తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | సోమవారం 08-04-2024 | పేజీల్-12

## టికెట్ కేటాయింపులలో వివక్ష

**మాదిగలను కాంగ్రెస్ పూర్తిగా విస్మరించింది**

**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ**

మిర్యాలగూడలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా.. కాంగ్రెస్ పై తీవ్ర విమర్శలు చేశారు. లోక్ సభలో పోటీకి టికెట్ కేటాయింపులలో మాదిగలను కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు.



మిగతా 2లో..



## నాకు ఓటేసి గెలిపించండి.. ఢిల్లీకి పంపండి

### మోదీ పాలన పట్ల సంతోషంగా ప్రజలు

### తెలంగాణలో బీజేపీకి మెజార్టీ స్థానాలు

### తెలంగాణ బీజేపీ చీఫ్, ఎంపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి

తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే పార్లమెంట్ ఎలక్షన్స్‌ను కూడా బీజేపీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. మెజార్టీ లోక్‌సభ స్థానాల్లో గెలుపే లక్ష్యంగా ముందుకెళ్తోంది. దానిలో భాగంగా.. సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో తెలంగాణ బీజేపీ చీఫ్, ఎంపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి ఎలక్షన్ క్యాంపెయిన్ స్టార్ట్ చేశారు. డీడీ కాలనీ, బాగ్అంబర్‌పేట్‌లోని మల్లికార్జుననగర్, శివం రోడ్, అమీర్‌పేటలో పరిధిలోని కీర్తి అపార్ట్‌మెంట్, సారథి స్టూడియో, మధురానగర్ ప్రాంతాల్లో ప్రచారం చేశారు. ముందుగా.. డీడీ కాలనీలోని అహోబిలం మఠంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు కిషన్‌రెడ్డి. అంబర్‌పేట్‌లో డీడీ కాలనీ వాసులతో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఆ తర్వాత.. మల్లికార్జుననగర్‌లో బస్తీ వాసులతో సమావేశం అయ్యారు. మల్లికార్జుననగర్ శివాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఇక.. పార్లమెంట్ ఎన్నికల్లో తనను మ-రోసారి ఆశీర్వదించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా..

మిగతా 2లో..

## కేసీఆర్ రాకతో లాగులు తడిసిపోయాయి

**వెంటనే బాహుబలి మోటర్లు అన్ చేశారు**

**మాజీ మంత్రి బీఆర్ఎస్ జగదీష్ రెడ్డి**

కేసీఆర్ రాకతో లాగులు తడిసి బాహుబలి మోటర్లు అన్ చేశారని మాజీ మంత్రి బీఆర్ఎస్ జగదీష్ రెడ్డి అన్నారు. తుక్కుగుడా సభ పెట్టి మరొక సారి ప్రజలను మోసం చేయడానికి కాంగ్రెస్ పార్టీ శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఇప్పటికే సభలను పెట్టి అడ్డమైన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారన్నారు. కాంగ్రెస్ వి.. మోసపు మాటలు , హామీలన్నీ నీటి మూటలన్నారు.

కర్ణాటక లో మోసపు హామీలు ఇచ్చి మోసం చేసింది కాంగ్రెస్ అని మండిపడ్డారు. నెలకు 2500 ఇస్తామని చెప్పి ఇవ్వడం లేదు ఇప్పుడు 2 లక్షలు ఇస్తామని అబద్ధపు హామీలు ఇస్తున్నారని తెలిపారు. పార్టీ మారినోడిని పక్కన కూర్చోబెట్టుకుని పార్టీ ఫిరాయింపుల మీద హాస్యాస్పదంగా కాంగ్రెస్ మాట్లాడుతోందన్నారు. కేసీఆర్ రాకతో లాగులు తడిసి బాహుబలి మోటర్లు అన్ చేశారన్నారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందని ఇప్పుడు నీళ్లను ఎలా వదిలారు? అని ప్రశ్నించారు. కేసీఆర్ రైతుల కోసం %ఖ=వీదీ% అయ్యకు

మిగతా 2లో..




## తుక్కుగూడ లో కాంగ్రెస్ బహిరంగ సభ విఫలమైంది

**కాంగ్రెస్ పంచ న్యాయాల పేరుతో ప్రజలను వంచించింది**

**రాజ్యసభ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ విమర్శలు**

తుక్కుగూడ లో కాంగ్రెస్ బహిరంగ సభ విఫలమైందని ఓబీసీ మోర్చ జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన ఓబీసీ మోర్చా తెలంగాణ డైరీ ఆవిష్కరణ కార్యక్రమం హాజరై డైరీ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. తుక్కుగుడ మీటింగ్ లో కాంగ్రెస్ పంచ న్యాయాల పేరుతో ప్రజలను వంచించడానికి పంగనామాలు పెట్టడానికి తెర లేపారని తెలిపారు. తెలంగాణలో

మిగతా 2లో..



## టికెట్ కేటాయింపులలో
# వివక్ష

మొదటిపేజీ తరువాయి..

ఈ క్రమంలో.. కాంగ్రెస్ పార్టీని ప్రధాన శత్రువుగా పరిగణించాలని ఎమ్మార్పీఎస్ భావిస్తుందని తెలిపారు. బీసీలు సైతం కాంగ్రెస్ పార్టీని ప్రథమ శత్రువుగా భావించాలని పిలుపునిస్తోందని అన్నారు. తెలంగాణలో అసలు మాదిగలు లేనట్లుగా భావించి.. పూర్తిగా మాదిగలకు అన్యాయం చేసిన పార్టీ కాంగ్రెస్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా.. ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లెల్లోకి వస్తే మాదిగలు అడ్డుకోవాలని తెలిపారు. తన రాజకీయ ఎదుగుదలకు మాదిగలే కారణమన్న సీఎం రేవంత్ రెడ్డికి%జా% మాదిగలపై కృతజ్ఞత లేదని అన్నారు. బీఆర్ఎస్ పార్టీని ద్వితీయ శత్రువుగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ నరేంద్ర మోడీతోనే సాధ్యం అని మందకృష్ణ మాదిగ తెలిపారు. మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోడీని చూడాలని దేశ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.. తెలంగాణలో బీజేపీ పార్టీ ఇప్పటికే రెండు స్థానాలలో మాదిగలకు కేటాయించిందని మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు.



## నాకు ఓటేసి గెలిపించండి..
# ఢిల్లీకి పంపండి

మొదటిపేజీ తరువాయి..

ముఖ్యమైన మిత్రులు, బస్తీ పెద్దలు, కుల సంఘాల నేతలను కలిసే ప్రయత్నం చేస్తున్నానన్నారు కిషన్‌రెడ్డి. ఏ బస్తీకి వెళ్లినా.. ఏ వాడకు వెళ్లినా అద్భుత స్పందన వస్తుందని చెప్పారు. మోదీ పాలన పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ.. ఆయన మూడోసారి కూడా ప్రధాని కావాలని అన్ని వర్గాల ప్రజలు కోరుకుంటున్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్‌లోనూ ప్రజల సహకారంతో మంచి మెజార్టీతో బీజేపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. దేశంలోని పరిస్థితుల దృష్ట్యా ఎవరిని కలిసినా మోదీ ప్రభుత్వం మళ్లీ రావాలని కోరుకుంటున్నారన్నారు. మోదీ చేతుల్లోనే దేశం భద్రంగా ఉంటుందని.. మోదీ నాయకత్వంలోనే దేశం అభివృద్ధి చెందుతుందని.. మోదీ పాలనలోనే పేదల ప్రజలకు మేలు జరుగుతుందని ప్రజలందరూ భావిస్తున్నారని చెప్పారు.. ఇక.. ఈ ఎన్నికల్లో దేశంలో 400 సీట్లు, తెలంగాణలో మెజార్టీ స్థానాలు సాధించడం ఖాయమన్నారు కిషన్‌రెడ్డి.

## తుక్కుగూడ లో కాంగ్రెస్ బహిరంగ సభ
# విఫలమైంది

మొదటిపేజీ తరువాయి..

ఇస్తామన్న 2500 రూపాయలకు దిక్కులేదన్నారు. కానీ.. దేశ వ్యాప్తంగా మహిళలకు లక్ష ఇస్తామని ప్రకటిస్తున్నారని తెలిపారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. ఆరు గ్యారెంటీ లకి దిక్కు లేదు కానీ మరోసారి గ్యారెంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారన్నారు. తుక్కుగూడ లో కాంగ్రెస్ భహిరంగ సభ విఫలమైందన్నారు. కాంగ్రెస్ సామాజిక న్యాయం గురించి మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లుందన్నారు. నేతి బీరకాయలో నెయ్యి ఎంత ఉందో..కాంగ్రెస్ పార్టీ లో సామాజిక న్యాయం కూడా అంతే ఉంటదన్నారు. అంబేద్కర్ ని ఓడించడానికి కుట్ర పన్నిన కాంగ్రెస్ ఇప్పుడు అంబెద్కర్ పేరు వాడుకుంటుందన్నారు. కనీసం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ ఫోటో కూడా ఉండదన్నారు. ఓ.బి.సీ కి చెందిన రైతు నాయకుడు చరణ్ సింగ్ కి మోది ప్రభుత్వం భారత రత్న ఇచ్చి గౌరవించిందన్నారు. కాంగ్రెస్ పీవీ నరసింహారావు ని కూడా అవమానించిందని తెలిపారు. కానీ మోడీ ప్రభుత్వం పీవీ నరసింహారావు కు భారత రత్న ఇచ్చి గౌరవించిందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు మోది ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇచ్చి వారి గౌరవాన్ని పెంచిందని అన్నారు. కానీ బీసీ లను కించపరిచే విధంగా రాహుల్ గాంధీ మాట్లాడుతున్నాడని తెలిపారు. చాయ్ అమ్మిన ఒక వెనుకబడిన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి ప్రధానిగా ఉంటే కాంగ్రెస్ ఓర్చుకోడం లేదన్నారు. విశ్వ కర్మ పథకం ద్వారా కులవృత్తుల వారికి చేయూతనిచింది మోడీ ప్రభుత్వం అన్నారు. ఒక ఆదివాసీ మహిళను రాష్ట్రపతి చేయడానికి మోది ముందుకు వస్తే కాంగ్రెస్ ఓడించడానికి చూసిందన్నారు. బీసీలకు బద్ధ శత్రువు కాంగ్రెస్ పార్టీ అన్నారు. బీసీలందరూ కలిసి మరో సారి మోది నీ గెలిపించి కాంగ్రెస్ కి బుద్ధి చెబుదామన్నారు.

## కేసీఆర్ రాకతో
# లాగులు తడిసిపోయాయి

మొదటిపేజీ తరువాయి..

తెల్వకుండా నీళ్లు ఇచ్చిండని తెలిపారు.కేసీఆర్ రాకతో లాగులు తడిసి బాహుబలి మోటర్లు అన్ చేశారని మాజీ మంత్రి బీఆర్ఎస్ జగదీష్ రెడ్డి అన్నారు. తుక్కుగుడా సభ పెట్టి మరొక సారి ప్రజలను మోసం చేయడానికి కాంగ్రెస్ పార్టీ శ్రీకారం చుట్టిందని తెలిపారు.ఇప్పటికే సభలను పెట్టి అడ్డమైన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారన్నారు. కాంగ్రెస్ వి.. మోసపు మాటలు , హామీలన్నీ నీటి మూటలన్నారు. కర్ణాటక లో మోసపు హామీలు ఇచ్చి మోసం చేసింది కాంగ్రెస్ అని




మండిపడ్డారు. నెలకు 2500 ఇస్తామని చెప్పి ఇవ్వడం లేదు ఇప్పుడు 2 లక్షలు ఇస్తామని అబద్ధపు హామీలు ఇస్తున్నారని తెలిపారు. పార్టీ మారినోడిని పక్కన కూర్చోబెట్టుకుని పార్టీ ఫిరాయింపుల మీద హాస్యాస్పదంగా కాంగ్రెస్ మాట్లాడుతోందన్నారు. కేసీఆర్ రాకతో లాగులు తడిసి బాహుబలి మోటర్లు అన్ చేశారన్నారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందని ఇప్పుడు నీళ్లను ఎలా వదిలారు? అని ప్రశ్నించారు. కేసీఆర్ రైతుల కోసం %ఖ=వీదీ% అయ్యకు తెల్వకుండా నీళ్లు ఇచ్చిండని తెలిపారు. వసూళ్ల కోసమే రేవంత్ కష్టపడుతున్నారు..కుర్చీని కాపాడుకోవడానికే కష్ట పడుతున్నారని తెలిపారు. క్రికెట్ మ్యాచ్ లు ముఖ్యంసూట్లు వేసుకోవడం ముఖ్యమన్నారు. ఎర్రటి ఎండలో కేసీఆర్ రైతుల కోసం వెళ్తే.. కాంగ్రెస్ రైతు గీతు జాన్తానై అన్నట్టు మాట్లాడిందన్నారు. జానారెడ్డిని కాదు నేను రేవంత్ రెడ్డిని అని సీఎం అంటున్నాడని తెలిపారు. జానారెడ్డి సమర్థుడా కాదా అనేది రేవంత్ రెడ్డి, జానారెడ్డి తేల్చుకోవాలన్నారు. జానారెడ్డి మంచివాడా? చెడ్డవాడా? అనేది రేవంత్ రెడ్డి చెప్పాలన్నారు. దేశంలో ఫిరాయింపులకు మూలం కాంగ్రెస్ అన్నారు. రైతుల తరపున మాట్లాడితే, నీళ్లు అడిగితే జైల్లో పెడతారా? అని మండిపడ్డారు. కేసీఆర్ ను జైల్లో పెట్టడానికి రేవంత్ రెడ్డి ఎవరు? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వంలో వీళ్ళు మంత్రులా%జా%పోలీసులా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరెంటు మంత్రికి కరెంటు ఇచ్చే సోయి లేదు%జా%నీళ్ల మంత్రికి నీళ్లు ఇచ్చే సోయి లేదన్నారు. జైళ్లకు భయపడటానికి కేసీఆర్ ..రాహుల్ గాంధీ కాదని కీలక వ్యాఖ్యలు చేశారు.

# కరీంనగర్ ఎంపీ స్థానంలో బిగ్ ఫైట్..

## గెలుపుపై మూడు ప్రధాన పార్టీల ధీమా..!

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో బిగ్ ఫైట్ కొనసాగుతుంది. మూడు ప్రధాన పార్టీలు నువ్వ నేనా అన్నట్లు పోటీ పడుతుండడంతో త్రిముఖ పోరు నెలకొంది. ఇప్పటికీ బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులు ఖరారయ్యారు. ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. అయితే.. కాంగ్రెస్ మాత్రం బలమైన నేత కోసం అన్వేషణ మొదలు పెట్టింది. అభ్యర్థి ఖరారు కానప్పటికీ, లోక్‌సభ స్థానంపై కన్నేసిన మంత్రులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. పోలింగ్ తేదీ సమీపిస్తుండటంతో మూడు పార్టీలు ప్రచార స్పీడ్‌ను పెంచుతున్నారు. కరీంనగర్ పార్లమెంట్ స్థానంపై ప్రధాన పార్టీలు దృష్టి పెట్టాయి. ఇక్కడ గెలువడానికి ఏ చిన్న అవకాశాన్ని వదిలిపెట్టడం లేదు మూడు పార్టీలు. ఉత్తర తెలంగాణ లోనే ముఖ్యమైన సీటు కావడంతో ఇక్కడ మూడు పార్టీలు బలంగా ఉన్నాయి. భారతీయ జనతా పార్టీ నుంచి సిట్టింగ్ ఎంపీ బండి సంజయ్ కుమార్ మరోసారి అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. బీఆర్ఎస్ నుంచి మాజీ ఎంపీ వినోద్ కుమార్ బరిలో ఉన్నారు. కాంగ్రెస్ నుంచీ ఇంకా అభ్యర్థి ఖరారు కాలేదు. ఈ నియోజకవర్గానికి ఇంచార్జిగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యవహరిస్తున్నారు. ఇతనే ముందు ఉండి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇక ఇప్పటికే బీజేపీ అభ్యర్థి ప్రజాహిత యాత్ర పేరుతో ప్రజల్లోకి వెళ్లారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం మొత్తం కవర్ చేసే విధంగా ప్లాన్ చేసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, తాను తెచ్చిన నిధుల గురించి ప్రస్తావిస్తున్నారు. ఏ గ్రామానికి వెళ్ళినా, ఎన్ని నిధులు తెచ్చానో వివరిస్తున్నారు. అదే విధంగా రామ మందిరం అంశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తున్నారు. ఇదే అంశం గురించి పదే పదే మాట్లాడుతున్నారు. ఇక నియోజకవర్గాల వారీగా కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. రెండవ సారి పార్లమెంటు సభ్యులుగా అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు.ప్రచారంలో దూకుడుగా వెళ్తున్న బండి సంజయ్.. అందివచ్చిన ఏ చిన్న అవకాశాన్ని కూడా వదిలి పెట్టడం లేదు. ఎప్పటికప్పుడు కాంగ్రెస్, బీఆర్ఎస్ తప్పులనున ఎత్తి చూపుతున్నారు. ముఖ్యంగా అయోధ్య రామ మందిర్ చిత్రపటాలను ఇంటింటికి పంపిణీ చేస్తున్నారు. పూర్తిగా హిందూత్వ ఏజెండాతో ప్రజల్లోకి వెళ్తున్నారు. అటు.. బీఆర్ఎస్ తోపాటు కాంగ్రెస్ పై విమర్శలు చేస్తున్నారు. గెలుపుపై ధీమాను వ్యక్తం చేస్తున్నారు. మోదీ మానియాతో మరోసారి విజయం సాధిస్తాననే ధీమాతో ఉన్నారు బండి సంజయ్.ఇక 2014 నుంచి 2019 వరకు చేసిన అభివృద్ధి పనులను వివరిస్తున్నారు బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్.. తన వల్లనే కరీంనగర్‌కు స్మార్ట్ సిటీ, రైల్వే పనులు, నేషనల్ హైవే లాంటి కార్యక్రమాలు చేపట్టాని అంటున్నారు. తాను ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి అభివృద్ధి పనులు చేశానని చెబుతున్నారు. బీజేపీ ఎంపీ సంజయ్.. ఒక్క పైసా కూడా తేలేదని ఎత్తి చూపుతున్నారు. అబద్ధపు మాటలతో ఓట్లు రాబట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శిస్తున్నారు. తాను చేసిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసు-



రుతున్నారు. ఇప్పటికే.. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో ముమ్మరంగా పర్యటిస్తున్నారు. తాను చేసిన అభివృద్ధి గురించి వరిస్తున్నారు. మరోవైపు ఇప్పటికే ఇక్కడి నుంచే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సైతం ప్రచారానికి శ్రీకారం చుట్టారు. కదనభేరీ సభను నిర్వహించారు. ఇటు బీజేపీతోపాటు.. అటు కాంగ్రెస్ పై విమర్శలు చేస్తున్నారు. ఈసారి ఖచ్చితంగా విజయం సాధిస్తానని వినోద్ కుమార్ ధీమా వ్యక్తం చేస్తున్నారు.అయితే.. కాంగ్రెస్ అభ్యర్థి మాత్రం ఇప్పటివరకు ఖరారు కాలేదు. ఈ నియోజకవర్గ గెలుపు బాధ్యతలను పొన్నం ప్రభాకర్‌కు అప్పజెప్పింది అధిష్టానం. ఇప్పటికే పొన్నం నియోజకవర్గం మొత్తం పర్యటించారు. ఆరు గ్యారంటీల గురించి మాట్లాడుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని చెబుతున్నారు. ఇక్కడ బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటి అని ఆరోపిస్తున్నారు. ఈ రెండు పార్టీలకు గుణపాఠం చెప్పాలని పిలుపునిస్తున్నారు పొన్నం. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ ని ఆదరించాలని కోరుతున్నారు. అంతేకాకుండా కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో నలుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉండటంతో గెలుపు ధీమాతో ఉన్నారు కాంగ్రెస్ నేతలు. మరోవైపు అయా అసెంబ్లీ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు అన్ని నియోజకవర్గాల్లో ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. దీంతో ఈ మూడు పార్టీలు పోటాపోటీగా ప్రచారం నిర్వహిస్తున్నాయి. పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపుపై ధీమాను వ్యక్తం చేస్తున్నాయి మూడు ప్రధాన పార్టీలు.

# కాంగ్రెస్ వొచ్చింది..కరెంట్ పోతుంది

- కలెక్టర్‌గా ఖ్యాతి ఇచ్చారు.. ఎంపీగా ఆశీర్వదించండి
- 100 కోట్లతో ట్రస్టు ఏర్పాటు చేసి యువతకు మేలు చేస్తా
- మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామరెడ్డి





సిద్దిపేట(నంగునూర్)ప్రజాజ్యోతి : 9 ఏళ్లుగా పోని కరెంట్ , నేడు కాంగ్రెస్ రాగానే ఎందుకు పోతుందని మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి, మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ పి వెంకట్రామరెడ్డి ప్రశ్నించారు.నంగునూర్ మండల కేంద్రం లో ఆదివారం జరిగిన మండల స్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ రావడంతో నే కరెంట్ పోతుందని, కరువు వొచ్చిందని, , కేసీఆర్ పాలన కావాలని ప్రజలు కోరుకుంటున్నార్నన్నారు.కలెక్టర్ గా ఖ్యాతి ఇచ్చిన ఈ గడ్డే నాకు రాజకీయ జీవితం కూడా ఇవ్వాలని కోరారు. నేను మీ జిల్లా కలెక్టర్ గా, జాయింట్ కలెక్టర్ గా ఇక్కడ పనిచేయడం జరిగిందని పేర్కొన్నారు.పార్లమెంటు లో ఒక మాజీ కలెక్టర్ గా మెదక్ ఎంపీ గా అడుగు పెట్టె అవకాశం లభిస్తుండటం నా అదృష్ట మన్నారు. పరిపాలనా అనుభవం తో మీ సమస్యల పరిష్కారం కోసం సులువవుతుందన్నారు.కలెక్టర్ గా పనిచేసే సమయంలో నా దగ్గరికి వొచ్చే వాళ్లలో నా తోబుట్టువుల ను చూశానని, బాధ్యతతో పనిచేయడం జరిగిందన్నారు.

**మాయ మాటలు..రావు.. మోసం చేయలేదు**

నేను ఎప్పుడు కూడా అబద్ధం ఆడనని, నిజమే చెబుతున్నానని ఆయన పేర్కొన్నారు. నేను గతంలో ఎడ్లు ఇస్తానని, బండ్లు ఇస్తానని, నిరుద్యోగ భృతి ఇస్తామని, పింఛన్ ఇస్తామని మోసం చేసి ఎమ్మెల్యే గా ఎన్నికై..మోసం చేయలేదన్నారు.అలాగే మొన్న ఎన్నికల్లో చిత్తుగా ఒడిపోలేదని రఘునందన్ రావును చమత్కరించారు

**అటెండర్ కోసం వెంకటేశ్వర స్వామికి తలనీలాలు ఇచ్చా**

నేను కలెక్టర్ గా ఉన్నప్పుడు బాబు అనే యువకుడు నా బంగ్లాలో పనిచేసేవాడు.5 ఏళ్ళు నాతో ఉంటూ ప్రేమగా మెదిలేవాడు.నేను కలెక్టర్ గా రాజీనామా చేసిన తర్వాత గత ఏడాది మార్చి 2న బాబు కు రోడ్డు ప్రమాదం జరిగిందన్నారు బాబు ఆరోగ్యం కోసం రూ.58 లక్షలు ఖర్చు చేశామని.బాబు బాగు అయిన తర్వాత వెంకటేశ్వర స్వామికి తలనీలాలు ఇచ్చి మొక్కు తీర్చుకోవడం జరిగిందని గుర్తు చేశారు

**పేద మహిళను ఒడ్డున చేర్చా**

సిద్దిపేట పట్టణానికి చెందిన నిరుపేద మహిళ తన పేదరికం తాళ లేక ఆత్మహత్యాయే దిక్కని రోధించగా, వెళ్లి విచారించి అప్పులు తీర్చడం తో పాటు బట్టల షాప్ ఏర్పాటు చేసి ఆదుకోవడం జరిగిందని, కుమార్తె లకు చదువులు చెప్పించడం జరిగిందన్నారు..ఇల్లు లేక పోవడంతో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు దృష్టికి తీసుకెళ్లి డబుల్ బెడ్రూం ఇల్లు మంజూరు చేయడం జరిగిందన్నారు.బద్దిపడగ గ్రామం లో సైతం మిషన్ భగీరథ పనులు జరుగుతుండగా పరిశీలనకు వెళ్లగా, ఇద్దరు అనాథ బాలికల గురుంచి నా దృష్టికి తీసుకెళ్లగా అప్పటికప్పుడు తల లక్ష డిపాజిట్ చేయడం జరిగిందన్నారు.

**ట్రస్టు ద్వారా..యువతకు అండగా నిలుస్తా**

నాకు డబ్బు మీద యావ లేదని, పేద ప్రజల సేవ మీదనే నా దృష్టి ఉందన్నారు.నేను చేసే సేవ నా తర్వాత కూడా 50 ఏళ్ళు నా పేరు నిలిచి ఉండేలా అన్నదే నా ధ్యేయం అన్నారు.మాది రాష్ట్రంలోనే అతిపెద్ద ఉమ్మడి కుటుంబమని, 30 మంది ఒక్క చోటనే ఉంటామని, ఒక్క దగ్గరే తింటామని తెలిపారు.ఎంపీ గానే కాకుండా నా ఉమ్మడి కుటుంబ సభ్యుల సహకారంతో 100 కోట్ల తో ట్రస్ట్ ఏర్పాటు చేసి మీకు అండగా ఉంటామన్నారు. యువతీ, యువకులకు కోచింగ్ కేంద్రాలు, వృత్తి శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి తర్వాత జాబ్ మేళా వేసి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు.మహిళలకు సైతం కుట్టు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి అండగా నిలుస్తామన్నారు.నాలాగా పోటీ పరీక్షల్లో విజయం సాధించేలా వారిని తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. యువత చెడు దారిలో పడకుండా సరైన దారిలో నడిచేలా చూస్తామన్నారు.బీఆర్ఎస్ పార్టీ కోసం ఎంతో మంది ఖరుడు గట్టిన కార్యకర్తలు పనిచేస్తున్నారని, ఎంతో పేదరికంలో ఉన్నారని వారిని ఆదుకోవడం జరుగుతుందన్నారు.బీఆర్ఎస్ కార్యకర్తలు, నిరుపేదల కోసం 7 నియోజకవర్గంలలో ఫంక్షన్ హాళ్లు నిర్మించి కేవలం ఒక్క రూపాయి తో వారికి అందిస్తామన్నారు.నా మాట గా ఇంటింటికి చెప్పండి, వెంకట్రామరెడ్డి ట్రస్టు ఏర్పాటు చేసి ఆదుకుంటాడని,కారు గుర్తుకె ఓటు వేసి గెలిపించాలని తెలుపాలన్నారు.నంగునూర్ మండలం నాకు భారీ ఆధిక్యత ఇవ్వడం ఖాయమని, ఎంపీ గా గెలవడం ఖాయమన్నారు.ఈ కార్యక్రమం లో బీ ఆర్ ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మందుబాబులకు అడ్డాగా మారిన పాఠశాల

చిన్నకోడూర్ , ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి): మండల పరిధిలోని రాముని పట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మందుబాబులకు అడ్డాగా మారింది. రాత్రి కాగానే మందు బాబులు పాఠశాల ఆవరణంలోనే మద్యం సేవిస్తున్నారు. పాఠశాల ఆవరణంలో బీరు బాటిల్లు, తిని పడేసిన ఇస్తారు ఆకులు ఉదయాన్నే దర్శనమిస్తున్నాయి. గ్రామపంచాయతీ అధికారులు, విద్యాశాఖ, పోలీస్ అధికారులు స్పందించి ఇలాంటివి మళ్లీ పునరావతం కాకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# జీవన శైలులు ప్రజలను రోగాలకు దూరంగా ఉంచుతాయి



సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి : సిద్దిపేట లోని చంద్రమౌళి గార్డెన్లో ఆదివారం జరిగిన సామూహిక మట్టి స్నానం కార్యక్రమంలో యోగ సాధకులు , ఆరోగ్యభిలాషులు మురిసిపోయారు. వ్యాస మహర్షి యోగ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ యోగా , ఉద్యోగ , ఆధ్యాత్మిక , స్వచ్ఛంద , వ్యాపార సంఘాల ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ వైద్యులు డాక్టర్ బి.ఎన్ స్వామి మాట్లాడుతూ మట్టి స్నానంతో వివిధ రకాల వ్యాధులను దూరం చేసే అవకాశం ఉంటుందని చెప్పారు . వైద్యశాస్త్రం కూడా ఈ విషయాన్ని నిర్ధారిస్తుందని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ యోగా రామిరెడ్డి మాట్లాడుతూ ప్రాచీన కాలం నుంచి వస్తున్న సాంప్రదాయాలు , జీవన శైలులు ప్రజలను రోగాలకు దూరంగా ఉంచుతాయని చెప్పారు. వాటికి దూరమైన కొలది సమాజం ఆస్పత్రికి దగ్గర అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ యోగ శిక్షకులు తోట సతీష్ ఆధ్వర్యంలో మట్టి లేపనంతో సాధకులు యోగ సాధన చేశారు. వివిధ ఆయుర్వేద వనమూలికల లు కలిపి ప్రత్యేకమైన మట్టిని తయారు చేశారు దాదాపు ఇందులో 100 మంది సాధకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాస మహర్షి యోగా సొసైటీ అధ్యక్షులు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి , సిద్దిపేట జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు తోట అశోక్ , గౌరవాధ్యక్షులు కే. అంజయ్య, గంగాపురం శ్రీనివాస్ బసవరాజు కుమార్, పల్లె సురేష్ ,రాజమల్లయ్య , వేణు, భారత స్వాభిమాన్ ట్రస్ట్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ రంగాచారి, సిద్దిపేట జిల్లా భారత స్వాభిమాన్ ట్రస్ట్ సభ్యులు రాములు వాసు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ తాత్కాలిక అధ్యక్షుడిగా రహీముద్దీన్



దౌల్తాబాద్ /రాయపోల్ ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి): దౌల్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ తాత్కాలిక అధ్యక్షుడిగా సయ్యద్ రహీముద్దీన్ ను ఎన్నుకున్నట్లు దుబ్బాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు గెలుపే దిశగా పనిచేయాలని పిలుపునిచ్చారు. బిజెపి, కాంగ్రెస్ మాయమాటలను ప్రజలకు వివరించి మెదక్ ఖిల్లా పై గులాబీ జెండాను ఎగరవేయాలని అన్నారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చిన

# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొడకాంచి సుదర్శన్ గౌడ్



శివంపేట ప్రజాజ్యోతి:శివంపేట మండల కేంద్రంలోని ముస్లిం సోదరులకు మసీదులో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్,ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జంగం వెంకటేష్, తిరుపతి రాథోడ్, గణేష్ గౌడ్, ఆచారి, ముస్లిం సోదరులు గఫూర్ బాయ్,మోల్ సాబ్, దావూద్ భాయ్,అబ్దుల్ అజీజ్ భాయ్, హమీద్ అజీజ్ ఖదీర్,షేక్ అలీ, సద్దాం, సోను, సల్మాన్, తదితరులు ముస్లిం సోదరులు పాల్గొన్నారు

# ఎన్‌టిఎఫ్ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శిగా కెమ్మసారం శ్రావణ్

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి : ఆదివాసుల అభివృద్ధి హక్కుల కోసం నిరంతరం కృషి చేయాలని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు వలువాయి ఉ షాకిరణ్ అన్నారు. ఆదివారం హైదరాబాద్ నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర జిల్లా అధ్యక్షుల ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ ఎన్ టి ఎఫ్ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శిగా కెమ్మసారం శ్రావణ్ ను నేషనల్ ట్రైబల్ ఎంప్లాయ్ ఫెడరేషన్ అధ్యక్షులు బండి నర్సింలు తో కలిసి ఆయన నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అట్టడుగున నివసిస్తున్న ఆదివాసుల హక్కులకై పోరాడి సమస్యలను పురస్కరించేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరాయి ఎల్లం, ఎన్ టి ఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కెమ్మసారం శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండి యాదగిరి, కెమ్మసారం సంతోష్, నిమ్మ అశోక్, ఎన్ టి ఎస్ ఎఫ్ అధ్యక్షులు మేడ శ్రీనివాస్, అశ్విని, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.



### బీఆర్ఎస్ పార్టీ వీడి బిజెపిలో
## చేరిన మండల అధ్యక్షులు డి రాజు నాయక్





ధారూర్ ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి) భారత రాష్ట్ర సమితి పార్టీ మండల అధ్యక్షులు డి,రాజు నాయక్ బిఆర్ఎస్ పార్టీని వీడి బిజెపి పార్టీలో చేవెళ్ల మాజీ ఎంపీ చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు. ఆయనతోపాటు మండల మాజీ ఎంపీపీ ఉమా పార్వతి రాజు నాయక్,కొండాపూర్ కలాన్ మాజీ సర్పంచ్ పరమేష్,రుద్రారం మాజీ సర్పంచ్ చంద్రమ్మ రామచంద్రయ్య, స్టేషన్ ధారూర్ మాజీ సర్పంచ్ రేణుక శ్రీనివాస్,నాగ సముందర్ గ్రామ సర్పంచ్ కుమారుడు అనిల్ కుమార్, మాజీ సర్పంచ్ భారతమ్మ,పది గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వార్డు సభ్యులు పార్టీ సీనియర్ నాయకులు పెద్ద ఎత్తున బిజెపి పార్టీలో చేరారు.

### విధులకు ఆటంకం బూతు
## మాటలు తిట్టి చేయి చేసుకున్న వ్యక్తిపై కేసు నమోదు

– వివరాలు వెల్లడించిన ధారూర్ ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్




ధారూర్ ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి) మద్యం మత్తులో ఉన్న ప్రయాణికుడు కండక్టర్ విధులకు ఆటంకం కలిగించడమే కాక నానా బూతు మాటలు తిట్టి కండక్టర్ పై చేయి చేసుకున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. సంఘటనకు సంబంధించి ఎస్ ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి,ధారూర్ మండల కేంద్రానికి చెందిన పోతారి శ్రీశైలం తండ్రి రాములు ఆదివారం నాడు మధ్యాహ్నం అంజన మూడు గంటల సమయంలో వికారాబాద్ బస్ డిపోకు చెందిన బస్ నెంబర్ ఏపీ 29 జెడ్ 3919 గల్ల ఆర్టీసీ బస్ వికారాబాద్ నుంచి తాండూర్ వైపుకు వెళుతున్న సమయంలో మార్గమధ్యంలో బస్ ఎక్కిన పోతారి శ్రీశైలం ను బస్ టికెట్ తీసుకోమని కండక్టర్ వెళ్లి అడగగా నేను తీసుకోనురా లంజాకొడకా అని నానా బూతులు తిట్టి మద్యం మత్తులో ఉన్న శ్రీశైలం అంతటితో ఆగకుండా కండక్టర్ ఎంత సర్ది చెప్పిన కూడా వినకుండా కండక్టర్ పై దాడి చేశాడు.బస్ ను పోలీస్ స్టేషన్ కు తరలించి అట్టి వ్యక్తిపై బస్ కండక్టర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అట్టి వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు.

### బాలాజీ ఆడుతా పాడుతా
## తీయగాలో పాల్గొన్న నవీన ఆదర్శ హై స్కూల్





కొడంగల్ ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి న్యూస్ :: కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో గల శ్రీమహాలక్ష్మి వెంకటేశ్వర స్వామి 44వ బ్రహ్మోత్సవంలో భాగంగా సంస్కృతిక కార్యక్రమంలో నవీన ఆదర్శ ప్లే %ఢ% హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. శ్రీమహాలక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవంలో భాగంగా బాలాజీ ఆడుతా పాడుతా తీయగా కార్యక్రమంలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమంలో ఉల్లాసంగా ఉత్సాహంగా పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు . విద్యార్థులకు స్పాన్సర్స్ తో బహుమతుల ప్రధాన గావించారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కౌన్సిలర్ శంకర్ నాయక్ , ఆలయ ధర్మకర్తలు , నవీన ఆదర్శ ప్లే అండ్ హై స్కూల్ చైర్మన్ డాక్టర్ అనిల్ రాజ్, ప్రిన్సిపాల్ డివి నరేష్ రాజ్ ,వైస్ ప్రిన్సిపాల్ సంతోష , శృతి, మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు , వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా నిలిచిన పేరి రాజేందర్ రెడ్డి



యాలాల్ ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి యాలాల మండల వ్యాప్తంగా ఏ చిన్న సమస్య వచ్చినా తాను ఉ న్నానంటూ ప్రతి ఒక్కరికి ఆత్మస్థైర్యం నింపే మనసున్న నాయకుడు పేరి రాజేందర్ రెడ్డి. ఆదివారం యాలాల మండల కేంద్రంలో కమలాపురం బోరెప్ప మరణ వార్త తెలుసుకొని మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించి బాధిత కుటుంబానికి భరోసా అందించారు. మండల పరిధిలో ఎవరికి ఎలాంటి చిన్న సమస్య కలిగిన వెంటనే తాదున్నానంటూ ముందుకు వచ్చి వారికి చేయునందించడంలో పేరి రాజేందర్ రెడ్డి ముందు వరసలో ఉంటాడని మండల ప్రజలు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.

## మండల అభివృద్ధి కాంగ్రెస్‌లోనే సాధ్యం



యాలాల్ ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి యాలాల మండల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని పార్టీ సీనియర్ నాయకులు కాసిం అన్నారు. ఆదివారం మండల పరిధిలోని దేవనూరు గ్రామంలో నెలకొన్న సమస్యలను హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాజ్ఞ నది నుండి దేవనూరు గ్రామానికి నీటి విడుదల పై ప్రధానంగా చర్చించడం జరిగిందన్నారు. కాకినాడ పై చెక్ డ్యామ్ కట్టడం ద్వారా రైతులకు పంటలకు నీటిని అందించే వీలు కలుగుతుందన్న అంశాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అన్నారు. అంగన్వాడీ భవనం బోనమ్మ గుడి నిర్మాణం గురించి కూడా చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరమేష్, రవి గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మోహన్ చారి తదితరు పాల్గొన్నారు.

### తుక్కుగూడ జన జాతర సభ విజయవంతంతో
## కార్యకర్తలకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన తిరుపతి రెడ్డి



కొడంగల్ ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి న్యూస్ శనివారం హైదరాబాదులోని తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జన జాతర భారీ బహిరంగ సభ కు ఉమ్మడి కొడంగల్ నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు, ప్రజలు తరలి వెళ్ళినారు. జన జాతర భారీ బహిరంగ సభ విజయవంతం కావడంతో ఉమ్మడి కొడంగల్ నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ,ప్రజలకు ,కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి పేరుపేరునా ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.

### బ్రహ్మోత్సవాల్లో భాగంగా
## శ్రీవారికి టీటీడీ తరపున శేషవస్త్రం సమర్పణ

కొడంగల్ ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి న్యూస్ కొడంగల్ నియోజకవర్గంలో శ్రీవారి 44వ బ్రహ్మోషాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా తిరుమల తిరుపతి దేవస్థానం వారు శ్రీవారి బ్రహ్మోత్సవానికి ఆదివారం తెలంగాణ సీఎం ఓ ఎస్ డి %ఢ% టిటిడి డిప్యూటీ ఈవో వేముల శ్రీనివాస్, లోకనాదం తో కలిసి తిరుమల తిరుపతి దేవస్థానం తరుపున కొడంగల్ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామి వారికి శేష వస్త్రాలను సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ గుప్తా , పలువురు అధికారులు , ఆలయ ధర్మకర్తలు నందారం శ్రీనివాస్ గుప్తా , నందారం వెంకటరత్నం గుప్తా , నందారం రాజు గుప్తా , నందారం మధుసూదన్ గుప్తా ,ఆలయ ఈవో బాలరాజ్ , తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబాలకు సేవలందించడమే ట్రస్ట్ లక్ష్యం

– పగడాల కనకయ్య మెమోరియల్ ఫౌండేషన్ చైర్మన్ ముత్తు

– బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

యాచారం, ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి): నిరుపేద కుటుంబాలకు సేవలు అందించడమే లక్ష్యంగా తమ ట్రస్ట్ పనిచేస్తుందని బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన పగడాల కనకయ్య మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ పగడాల ముత్తు అన్నారు. కుర్మిద్దలో మంగలి అలివేలు అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న ట్రస్ట్ చైర్మన్ పగడాల ముత్తు ఆదివారం గ్రామానికి చెందిన పలువురితో కలిసి మృతురాలి కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం కుటుంబానికి ఆదరణగా ఉండేలా రూ. 10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆయన మాట్లాడుతూ మృతురాలు కుమార్తెల విద్య కోసం తమ ట్రస్ట్ అండగా ఉ ంటుందని చిన్న వయసులోనే పనులేవి చేయకుండా చదువుకోవాలన్నారు. కుటుంబానికి నెలనెలా సరిపడా నిత్యవసర సరుకులు అందజేస్తామన్నారు. నిరుపేద కుటుంబాలను ఆదుకోవడంలో తమ ట్రస్ట్ ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. కార్యక్రమంలో కామేటి బాలరాజు, కామేటి నరసింహ, శివశంకర్, భాను తదితరులు ఉన్నారు.



# నేడు పరిగి నియోజకవర్గ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం

– ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యే అవకాశం!

– ఎమ్మెల్యే, డీసీసి డాక్టర్ టి అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి



**పరిగి, ఏప్రిల్ 07 : (ప్రజా జ్యోతి)** పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల లోకసభ అభ్యర్థి డాక్టర్ రంజిత్ రెడ్డి ని ఎంపీ గా భారీ మెజారిటీతో గెలిపించడం లక్ష్యంగా బూత్ స్థాయి కార్యకర్తల సమావేశాన్ని పరిగి పట్టణంలో లోని ఏబీఎస్ ఫంక్షన్ హాల్ లో ఈ రోజు ఉదయం 11:00 గంటలకు నిర్వహిస్తున్నామని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ రంజిత్ రెడ్డి తో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పాల్గొనే అవకాశం ఉందని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 2004 నుంచి 2014 వరకు తమ 10 యేండ్ల కాలంలో మన చేవెళ్ల నియోజకవర్గంలో ఔటర్ రింగ్ రోడ్డు తెచ్చిందని, రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం తీసుకువొచ్చిందని, శంకర్పల్లి దగ్గర గల కంది దగ్గర ఐఐటీ తీసుకువొచ్చిందని, మరి బిఆర్ఎస్, బీజేపీ పార్టీల 10 యేండ్ల కాలంలో ఎం ప్రాజెక్టులు తీసుకువొచ్చారో ప్రజలకు తెలియజేలన్నారు. కేవలం అధికారంలోకి వొచ్చిన 4 నెలల కాలంలో మహిలలకు ఉచిత బస్సు ప్రయాణం, 500లకే గ్యాస్ సిలెండర్, గృహ అవసరాలకు 200 యూనిట్ల ఉచిత కరెంట్ ఇచ్చామని ఆరోగ్య శ్రీ పథకాన్ని 10లక్షల వరకు పెంచామని అన్నారు.

**– 2500 కోట్లతో పరిగిలో ర్యాడర్ స్టేషన్**

2014 లో తాను ఎమ్మెల్యే గా ర్యాడర్ స్టేషన్ ఏర్పాటుకు ఎంతో ప్రయత్నం చేసిన అప్పటి ప్రభుత్వం సహకారం అందించలేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన నెల రోజుల్లో ర్యాడర్ స్టేషన్ ఏర్పాటుకు అన్ని ఏర్పాట్లు చేశారాని, ఎన్నికల కోడ్ ముగియగానే పీఎం అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి అన్నారు.

# ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చే ఇఫ్తార్ విందు ఏర్పాటు

**పరిగి, ఏప్రిల్ 07 : (ప్రజా జ్యోతి)** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా రోజా వున్నా మైనారిటీ సోదరులకు నేడు సాయంత్రం 6 గంటలకు తన నివాసంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తెలిపారు, ఈ కార్యక్రమంలో రంజిత్ రెడ్డి కూడా పాల్గొంటారని పరిగి నియోజకవర్గ ముస్లీమ్ సోదరులు అందరు పాల్గొనాలని అన్నారు.



# ఎస్సీ కాలనీలోని పోచమ్మ గుడి స్లాబ్ నిర్మాణం

– పనులు ప్రారంభించిన గ్రామపెద్దలు

– గ్రామ పెద్దల సహకారంతో

**కొత్తూరు ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మున్సిపాలిటీలో పునర్ నిర్మిస్తున్న గ్రామదేవతల ఆలయాలలో భాగంగా ఎస్సీ కాలనీలోని పోచమ్మ గుడి నిర్మాణానికి ఆదివారం స్లాబ్ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య దేవేందర్ యాదవ్, కౌన్సిలర్ మాదారం నర్సింహా గౌడ్, ఎంపీటీసీ కృష్ణయ్య, పెద్దలు సదానందంగౌడ్, శ్రీనివాస్ రెడ్డి, గణేష్ గౌడ్, యాదయ్య, రాజశేఖర్ రెడ్డి, కృష్ణ, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## ఐదు లేదా అంతకంటే ఎక్కువ మంది

# సమావేశాన్ని నిషేధించిన సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కొన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రాంతాల్లో ప్రజా శాంతి భద్రతలకు భంగం కలిగించడం లేదా అల్లర్లు లేదా అల్లకల్లోలం కలిగించే చట్టబద్ధమైన ఉద్యోగి అడ్డంకులు ఏర్పడకుండా ఉండేందుకు, శాంతి భద్రతలను కాపాడేందుకు, నేను అవినాష్ మొహంతి,ఐ పీ స్, సిఆర్.పీ.సి సెక్షన్ 144 కింద నాకు అప్పగించిన అధికారాన్ని ఉ పయోగించి సైబరాబాద్ పోలీస్ కమిషనర్, తరగతిలోని మోడల్ స్కూల్స్‌లో అడ్మిషన్ టెస్ట్ కోసం అన్ని పరీక్షా కేంద్రాల వద్ద (200) మీటర్ల పరిధిలో 5 లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు సమావేశాన్ని నిషేధించారు. %ఎ×% మరియు మిగిలిన సీట్ల కోసం 07/04/2024. నుండి 10.30 %గావీ% నుండి 12.00 గంటల వరకు,మధ్యాహ్నం 02.00 %ాావీ% నుండి 04.00 %ాావీ% వరకు



జరగడానికి షెడ్యూల్ చేయబడిన 2024/25 విద్యా సంవత్సరానికి %ఎ××% నుండి %శ% తరగతులలో. ఈ ఆర్డర్ యొక్క ఆపరేషన్ నుండి కింది వారికి మినహాయింపు ఇవ్వబడింది. విధుల్లో ఉన్న పోలీసు అధికారులు. సైనిక సిబ్బంది. విధుల్లో హోంగార్డులు. ఫ్లయింగ్ స్కాడ్, విద్యా శాఖ. అంత్యక్రియల ఊరేగింపులు. 6వ తరగతిలోని మోడల్ స్కూల్స్‌లో అడ్మిషన్ టెస్ట్ నిర్వహించే అన్ని పరీక్షా కేంద్రాల్లో మరియు %ఎ××% నుంచి 10వ తరగతి వరకు మిగిలిన సీట్లలో 07/04/2024 ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు మరియు మధ్యాహ్నం 02.00 నుండి 04.00 గంటల వరకు ఈ ఆర్డర్ అమల్లో ఉంటుంది. సంవత్సరం 2024/25.పై ఉత్తర్వులను ఎవరైనా ఉల్లంఘిస్తే సెక్షన్ 144 సి ఆర్.పీ.సి కింద ప్రాసిక్యూషన్‌కు బాధ్యత వహించాల్సి ఉంటుందని ప్రజలకు దీని ద్వారా తెలియజేయడం జరిగింది.

## రాజాపూర్ మండల కేంద్రంలో బాలానగర్

# రాజాపూర్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం





**రాజాపూర్ 07 (ప్రజాజ్యోతి ):–** వచ్చే మే నెలలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలు పురస్కరించుకొని నేడు గౌరవనీయులు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి సారథ్యంలో రాజాపూర్ మరియు బాలానగర్ మండలాల ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశం రాజాపూర్ మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా మహబూబ్ నగర్ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంధ్ రెడ్డి ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి రాష్ట్ర యు–వజన కాంగ్రెస్ అధ్యక్షులు, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి హాజరయ్యారు ముఖ్యఅతిథి పార్లమెంట్ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి మాట్లాడుతూగత అసెంబ్లీ ఎన్నికల్లో మీ నాయకుడు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి గెలుపు కోసం ఏ విధంగా కృషి చేశారో అంతకంటే రెట్టింపు ఉత్సాహంగా వచ్చే నెలలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కష్టపడి పనిచేసి మీ నియోజకవర్గ నుంచి భారీ మెజార్టీ ఇవ్వాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త రుణం తీర్చుకుంటానని అన్నారు. మీ రెండు మండలాల నుంచి 10 వెలకి పైచిలుకు మెజార్టీ తగ్గకుండా మెజార్టీ వచ్చేలా బాధ్యత మీరు తీసుకోండి. మీ నియోజకవర్గానికి కావలసిన అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి దగ్గరికి వెళ్లి కొట్లాడి పనులు చేపిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి మాట్లాడుతు మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గారు గడిచిన 10 సంవత్సరాలలో రోడ్ల కోసం 110 కోట్లు నిధులు తీసుకొస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక నేను ఎమ్మెల్యే గెలిచి గడిచిన 3 నెలల్లోనే జడ్చర్ల నియోజకవర్గంలో రోడ్ల కోసం 160 కోట్లు నిధులు తీసుకొచ్చానని అన్నారు. అలాగే రైతులకు విద్యుత్తు కోసం 6 కొత్త ట్రాన్స్ఫార్మర్లు సాంక్షన్ చేయించామని అన్నారు. ఎన్నికల ముందు మాటిచ్చినట్లుగా రంగారెడ్డిగూడ, అగ్రహారం పొట్లపల్లి, గుండ్ల పొట్లపల్లి, ఈద్గాన్ పల్లి గ్రామాలకు కలుపుకొని నెక్లెస్ రోడ్ మంజూరు చేయిస్తానని చెప్పినట్లుగా మంజూరు చేయించానని అన్నారు. మిడ్జిల్ మండలంలోని కొత్తూరు నుండి కొత్తపల్లి వరకు 37 కోట్లు నిధులు డబల్ రోడ్డు కోసం శాంక్షన్ చేయించానని అన్నారు. నిన్న మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గారు నియోజకవర్గంలో నీటి కొరత ఉందని ధర్నా చేశారు. అయ్యా మీరు 10 ఏళ్లలో ఒక్క అప్లికేషన్ అన్న సంబంధిత శాఖకు రాశారా అని ప్రశ్నించారు. నేను నియోజకవర్గంలో నీటి కొరత ఇబ్బందులు రాకుండా ఉండడం కోసం 2 కోట్ల నిధులతో నీటి ఇబ్బంది ఉన్న గ్రామాలలో బోర్లు వేయించడం జరుగుతుందని అన్నారు. రెండు మండలాలకు చెందిన ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి మన అభ్యర్థి వంశి చంద్ రెడ్డి గారికి 30 వేలకు పైచిలుకు మెజారిటీ గిఫ్ట్ గా ఇవ్వాలని అన్నారు.

# క్రీడలతో.. స్నేహ పూర్వక వాతావరణం

– ముగిసిన చేగూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్

– విజేతలకు బహుమతులు అందచేసిన మాజీ ఎమ్మెల్యే





**నందిగామ, ఏప్రిల్ 07(ప్రజాజ్యోతి):** యువత పైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని, క్రీడలు మానసిక ఉల్లాస%శీ%తో పాటు ప్రశాంతతను, గ్రామీణ య–వకుల మధ్య స్నేహ సంబంధాలను పెంపొందిస్తాయని షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు. ఆదివారం నందిగామ మండలం చేగూరు గ్రామంలో ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ ఎం శివశంకర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన చేగూరు ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంటులో గెలుపొందిన విజేతలకు మాజీ ఎమ్మెల్యే మెమొంటోలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకొని యువకులు తగు జాగ్రత్తలతో క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. ఆరు క్రికెట్ జట్లు పాల్గొన్న ఈ టోర్నమెంట్లో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు విన్నర్ కప్పును అందుకోగా, చెన్నై సూపర్ కింగ్స్ జట్టు రన్నర్ కప్పుతో సరిపెట్టుకుంది. ముంబై ఇండియన్స్ జట్టు మూడో స్థానంలో నిలిచింది. విజేతలను, క్రీడాకారులను అభినందించారు.

### విన్నింగ్ హ్యాండ్! కొత్త శ్రేణి ప్లేయింగ్ కార్డ్లను ఆవిష్కరించడానికి

## ముంబై ఇండియన్స్‌తో పార్క్ సన్స్ కార్టముండి భాగస్వామ్యం






**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి):** ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న ప్లేయింగ్ కార్డ్ ల ప్రపంచంలో ప్రముఖ సంస్థ పార్క్ సన్స్ కార్టముండి,ప్రముఖ క్రికెట్ జట్టు ముంబై ఇండియన్స్ తో ఒక ప్రత్యేకమైన,స్ఫూర్తి దాయకమైన అనుబంధాన్ని ప్రకటించినందుకు సంతోషిస్తోంది. 2024 సీజన్‌లో ప్లేయింగ్ కార్డ్ ల సేకరణతో ఈ ఉత్తేజకరమైన భాగస్వామ్యం ముంబై ఇండియన్స్ ప్లాటూన్,క్రికెట్ అభిమానులు,ఔత్సాహికులు తమ అభిమాన లీగ్ స్టార్‌లతో పరస్పరం ఇంటరాక్ట్ కావడానికి కొత్త వినూత్న మార్గాలను అందిస్తోంది. భారతదేశంలో క్రికెట్ కేవలం ఒక క్రీడ కంటే ఎక్కువ ఇది అభిమానులను ఏకం చేసే భాగస్వామ్య అభిరుచి. క్రికెట్ సీజన్ పూర్తి స్వింగ్‌లో ఉన్నందున, ఎం ఐ ప్లాటూన్,అస్లీ అభిమానులు తమ అభి మాన జట్లను స్టేడియం వెలుపల వేడుక చేసుకోవడానికి మార్గాలను కోరుకుంటారు. దీన్ని అర్థం చేసు కున్న పార్క్ సన్స్ కార్టముండి, ఐదుసార్లు ఛాంపియన్‌లుగా నిలిచిన ముంబై ఇండియన్స్ ను గౌరవిం చేలా రూపొందించిన కొత్త శ్రేణి ప్లేయింగ్ కార్డ్ లను ప్రారంభించేందుకు లెజెండరీ ముంబై ఇండియన్స్ జట్టు తో కలిసి పనిచేయాలని నిర్ణయించుకుంది. పార్క్ సన్స్ కార్టముండి పరిశ్రమలో తనకు గల ప్రముఖ తయారీ నైపుణ్యం, అత్యాధునిక సాంకేతిక పరి జ్ఞానంలను ఉపయోగించుకుంటూ రూపొందించిన ఈ వినూత్న శ్రేణి అనుభవజ్ఞులైన కార్డ్ ప్లేయర్‌లకు మరి యు సాధారణ ఔత్సాహికులకు వాటిని ఒకే విధంగా అందిస్తుంది. భారతదేశంలో మొట్టమొదటి సా రిగా, అధునాతన కోల్డ్-ఫాయిల్ టెక్నాలజీని ఉపయోగించి కార్డ్ లు తయారు చేయబడ్డాయి. సంప్రదాయ పద్ధ తుల వలె కాకుండా, ఫాయిల్ కాగితం బోర్డుపై అతికించబడినట్లుగా గాకుండా ఇంక్ లాగా కాగితంతో సజా వుగా బంధిస్తుంది. ఇది సాటిలేని వివరా లతో మృదువైన, విలాసవంతమైన అనుభూతిని సృష్టిస్తుంది, ఈ సాంకేతికత ఈ బ్రాండ్ వినూత్న వినియోగాన్ని అనుభవించే మొదటి వ్యక్తిగా ఉండటానికి మీకు అవకాశం ఇస్తుంది. ఈ ప్రత్యేకమైన ప్లేయింగ్ కార్డ్ కలెక్షన్ మూడు ప్రత్యేకమైన విశిష్టతలను కలిగి ఉంది, ప్రతి ఒక్కటి క్రికెట్ అంశాలతో ముంబై ఇండియన్స్, ఆ జట్టు ఆటగాళ్ల సారాంశాన్ని సంగ్రహించడానికి రూపొం దించబడింది: సేకరించడానికి 25 ప్రత్యేకమైన జెర్సీలతో, డై-హార్డ్ అభిమానులు తమ కలెక్షన్ ను పూర్తి చేయవచ్చు. వారి ఇష్టమైన ప్లేయర్ జెర్సీ నంబర్‌లలోని ప్రతి ఐకానిక్ నంబర్‌ను సొంతం చేసుకోవడంలో థ్రిల్‌ను అనుభవించవచ్చు. %వీ×% ప్లాటూన్ కోసం తప్పనిసరిగా దీన్ని కలిగి ఉండాలి. ఇది మీ చేతుల్లోకి ఆట ఉత్సాహాన్ని అందిస్తుంది. పోకర్-పరిమాణ కార్డ్ లు ఒక సొగసైన క్యాసినో-శైలి డిజైన్‌ను కలిగి ఉన్నాయి. ప్రతి గేమ్‌లో అవి ప్రత్యేకంగా ఉండేలా చూసేం దుకు ఐకానిక్ ముంబై ఇండియన్స్ లోగోను గర్వంగా ప్రదర్శిస్తాయి. ఈ ఉత్పత్తి ధర రూ. 34 పార్క్ సన్స్ కార్టముండి గురించి: పార్క్ సన్స్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మరియు ప్లేయింగ్ కార్డ్స్ విభాగంలో ప్రపంచ అగ్రగామి అయిన కార్ట ముం డి మధ్య వ్యూహాత్మక జాయింట్ వెంచర్ ద్వారా స్థాపించబడిన పార్క్ సన్స్ కార్టముండి ప్రై.లి. గేమింగ్, ఎం టర్టైన్‌మెంట్ వ్యాపారంలో ప్రముఖ సంస్థ. పార్క్ సన్స్ కార్టముండి ప్రై.లి. తన దీర్ఘకాలిక అనుభవం, ప్ర త్యేక సాంకేతికత, మార్కెట్ పరిజ్ఞానాన్ని ఉ పయోగించడం ద్వారా ప్రత్యేకమైన, ఉన్నతమైన కార్డ్ గేమ్‌లు, బొమ్మలు మరియు కలెక్షన్స్ ను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. దీని అత్యాధునిక తయారీ కేంద్రాలు గుజరాత్‌లోని పార్డిలో ఉన్నాయి. అవి వాటి ఉత్పత్తి ప్రక్రియలలో అసమానమైన నైపుణ్యాన్ని ప్రదర్శిస్తా యి. కష్టపడి, ఉద్వేగభరితంగా సృష్టించబడిన దాని విభిన్న పోర్ట్ ఫోలియో ద్వారా, కంపెనీ సంతోషాన్ని మరియు కమ్యూనిటీ భావాన్ని రేకెత్తించాలని భావిస్తోంది. సంస్థ ప్రధాన కార్యాలయం ముంబైలో ఉంది.

## భాగ్యనగరం నుండి భద్రాచలం సగర సంఘం మహా పాదయాత్ర

- జెండా ఊపి ప్రారంభించిన సగర ప్రముఖులు
- ఇకనుంచి ప్రతి యేటా పట్టువస్త్రాలు సమర్పణ
- రాష్ట్ర సగర సంఘం ఆధ్వర్యంలో పది రోజుల పాటు కొనసాగనున్న యాత్ర



**శేరిలింగంపల్లి,ఏప్రిల్07 (ప్రజాజ్యోతి):** భాగ్యనగరం నుండి భద్రాచలం వరకు తెలంగాణ రాష్ట్ర సగర సంఘం ఆధ్వర్యంలో పాదయాత్ర ప్రాంభమైంది. తమ కుల గురువైన భగీరథుని వంశస్థుడైన శ్రీరాముడి కళ్యాణ వేడుకకు తమ జాతి నుండే ఇకపై ప్రతి యేటా ఆనవాయితీగా పట్టు వస్త్రాలను, ముత్యాల తలంబ్రాలను సమర్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఆ సంఘం నాయకులు తెలిపారు. ఈనెల 17న భద్రాచలంలో జరగనున్న సీతారాముల కళ్యాణానికి పట్టు వస్త్రాలతో పాటు ముత్యాల తలంబ్రాలను ఆదివారం నగరంలోని కర్మన్ ఘాట్ ఆంజనేయస్వామి దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్రగా తరలి వెళ్లారు. తెలంగాణ రాష్ట్ర సగర సంఘం అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర,రాష్ట్ర సగర యువజన సంఘం అధ్యక్షుడు మర్క సతీష్ సగరల ఆధ్వర్యంలో సగరులు చేపట్టిన పాదయాత్రను సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది, బోన్స్ వాన దేశ కౌన్సిలర్, హర్యానా రాష్ట్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది ఉదయ్ సాగర్, టి.యూ.డబ్ల్యు.జె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సగర ఆత్మగౌరవభవన వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ అస్కాని మారుతి సాగర్, స్పెషల్ గ్రేడ్ అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు సగర లు జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షట్ చక్రవర్తులలో ఒకరైన సగర చక్రవర్తి వారసుల్లో దిలీపుడు, అంశుమంతుడు, భగీరథుడి అనంతరం దశరథుడు, శ్రీరాముడు ఇలా సగర వారసత్వం ముందుకు సాగిందని అలాంటి ఇక్ష్వాకుల వంశాంకురమైన శ్రీరాముడి కళ్యాణానికి ప్రతి యేటా ఇకపై సగర సంఘం ఆధ్వర్యంలో పట్టు పీతాంబరాలతో పాటు ముత్యాల తలంబ్రాలు పంపించే ఆనవాయితీకి సగర సంఘం శ్రీకారం చుట్టడం గొప్ప విషయం అని కొనియాడారు. రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర మాట్లాడుతూ శ్రీరాముడి వారసులుగా, సగరులుగా జీవనం సాగిస్తున్న తాము తమ కుల దైవమైన శ్రీరాముడి కళ్యాణానికి ఇక ప్రతి ఏటా పట్టు వస్త్రాలను, ముత్యాల తలంబ్రాలను ఆనవాయితీగా పంపిస్తామని, మొట్టమొదటిసారి కాబట్టే తాము పాదయాత్రగా తరలి వెళ్లి సమర్పించనున్నట్లు వివరించారు. పది రోజుల పాటు సాగే ఈ పాదయాత్రలో ఎక్కడికి ఆక్కడ సగరులు పాల్గొని విజయవంతం చేస్తారని వివరించారు. రాష్ట్ర య-ువజన సంఘం అధ్యక్షులు సురేష్ సగర మాట్లాడుతూ గతంలో సగర సంఘం ఆధ్వర్యంలో తాము అయోధ్య వరకు పాదయాత్ర చేసిన చరిత్ర ఉన్నదని, ఇప్పుడు భద్రాచలం వరకు కూడా ఇదే తరహా పాదయాత్రతో ముందుకు సాగుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు ముత్యాల హరికృష్ణ సగర, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, ముఖ్య సలహాదారులు ఆర్. బి ఆంజనేయులు సగర, మహిళా సంఘం అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి సగర, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మోడల రవి సగర, రాష్ట్ర సంఘం నాయకులు, వివిధ జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు, అనుబంధ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి భారీ మెజారిటీతో పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించండి

- సిడబ్ల్యూసి ప్రత్యేక ఆహ్వానితులు, మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీ చందర్ రెడ్డి



**నందిగామ, ఏప్రిల్ 07(ప్రజాజ్యోతి)బీ** కొత్తూర్ మండలం కొత్తూర్ మున్సిపలిటి కేంద్రంలో గణపతి గార్డెన్లో ఏర్పాటు చేసిన కొత్తూర్, నందిగామ ఉమ్మడి కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డి, ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మాజీ జడ్పీటీసి శ్యామ్ సుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చల్లా వంశీ చంద్ రెడ్డి మాట్లాడుతూ.. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో 14 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించబోతోంది. అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన సంక్షేమ పథకాలన్నీ కూడా తప్పకుండా అమలు చేస్తాం. మన ప్రాంతాన్ని అభివృద్ధి పరుచుకొని సాగునీరు తాగునీరు ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తా కార్యకర్తలే పార్టీకి పునాదిరాళ్లు వారు కష్టపడి పని చేస్తేనే మన లక్ష్యాన్ని చేరుకుంటాం పార్లమెంట్, ఎన్నికల లో ప్రతి ఒక్క కార్యకర్త నాయకుడు కష్టపడి పని చేయాలి కష్టపడ్డ వాళ్లకి తప్పక వారికి గుర్తింపు ఉంటుంది. మహబూబ్ నగర్ పార్లమెంట్ అభివృద్ధి బాటలో నడిపించే బాధ్యత నాది. నన్ను ఆశీర్వదించండి పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించండి. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సమస్త జీవకోటికి నీరే ప్రాణాధారం

- జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ సుదర్శన్ రెడ్డి
- జలమండలి ఉచిత త్రాగునీటి కేంద్రం ఏర్పాటు



**హైదరాబాద్, ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి) :** సమస్త జీవకోటికి నీరే ప్రాణాధారం అని జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆదివారం బంజారాహిల్స్ లోని బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ చౌరస్తాలో జలమండలి వారిచే ఉచిత త్రాగు నీరు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ సుదర్శన్ రెడ్డి రిబ్బన్ కటింగ్ చేసి ఉచిత త్రాగు నీరు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్త ప్రాణికోటికి నీరే ప్రాణాధారం అన్నారు. నీటిని వృధా చేయకుండా సద్వినియోగ పర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు జనరల్ మేనేజర్ హరి శంకర్, సిబ్బంది ఎన్జీఓల ప్రతినిధులు, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ సిఈఓ డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి, సేవ్ ఎర్త్ ఫౌండేషన్ సిఈఓ డాక్టర్ టి.సురేందర్, మమత ఎడ్యుకేషనల్ సొసైటీ సిఈఓ కే.సుభాష్ చంద్ర, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ట్రస్ట్ ప్రతినిధి చైతన్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి బాగుంటేనే ప్రాణి కోటి ఆరోగ్యం బాగుంటుంది

– గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి





**హైదరాబాద్, ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి) :** ప్రకృతి బాగుంటేనే ప్రాణి కోటి ఆరోగ్యం బాగుంటుందని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆదివారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా గాంధీ భవన్ లోని గాంధీ సంస్థల కార్యాలయంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి, పర్యావరణం, సహజవనరులు బాగుంటేనే సమస్త ప్రాణికోటికి ఆరోగ్యం ఆయుష్ ప్రమాణం బాగుంటుంది అన్నారు. అదేవిధంగా ప్రకృతి వైద్యులు డాక్టర్ కెవై.రామచంద్రం మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం 2024 యొక్క థీమ్ 'నా ఆరోగ్యం-నా హక్కు' అనే అంశంపై నిర్వహించడం జరుగుతుందన్నారు. కరోనా ప్రపంచాన్ని ఎంతగా కలవరపెట్టిందో తెలిసిందేనని, అప్పటి నుంచి ప్రపంచంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన విషయం ఏదైనా ఉంది అంటే అది ఆరోగ్యం మాత్రమే అన్నారు. ప్రతీ ఒక్కరూ ఆరోగ్యానికి సంబంధించిన జాగ్రత్తలు తీసుకుంటున్నారని తెలిపారు. ఆరోగ్యాన్ని అందించే ఆహారం, నిద్ర, వ్యాయామం వంటి అన్నింటి మీద శ్రద్ధ చూపుతున్నారని అన్నారు. ఇంటికి పరిమితమవటం, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించడం, శానిటైజర్లు వాడడం, టీకాలు వేయించుకోవడం, పుష్టికరమైన, సమతుల ఆహారం, వ్యాయామం వంటి వాటన్నిటి ప్రాధాన్యత ఒకే ఒక్క మహమ్మారి పూర్తి మానవ జాతికే గుర్తుచేసిందన్నారు. ఈ అవగాహన కలిగించడానికి అందరికంటే ముందు స్పందించిందన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ అని చెప్పవచ్చని, ఆ విపత్కర పరిస్థితి మొదలైన తర్వాత ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భం మరింత సందర్భోచితం అయ్యిందన్నారు. ఏప్రిల్ 7 ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ప్రపంచ మానవ ఆరోగ్యం ప్రాధాన్యత గురించి అవగాహన కల్పించే దిశగా ఏప్రిల్ 7ను ప్రపంచ ఆరోగ్య దినోత్సవం గా జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠాన్ వైస్ చైర్మన్ డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి, చైతన్య రెడ్డి, శివారెడ్డి, సుభాష్ చంద్ర, పర్యావరణ మిత్ర అవార్డ్ గ్రహీత డాక్టర్ టి.సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

### మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల్లో పట్నం

## సునీత రెడ్డి విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

– టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కందాడి జ్యోత్స్నా శివా రెడ్డి



**కూకట్ పల్లి, ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ పార్టీ నిర్ణయాలకు కట్టుబడి కార్యకర్తలందరూ కలిసికట్టుగా పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థి పట్నం సునీత రెడ్డి విజయానికి కృషి చేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కందాడి జ్యోత్స్నా శివా రెడ్డి సూచించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జీడిమెట్ల 132 డివిజన్ లోని భీమా ప్రైడ్ గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్మెంట్ లలో, పేట్ బషీరాబాద్ జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ లో మల్కాజ్గిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హనుమంత్ రెడ్డి తో కలిసి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కందాడి జ్యోత్స్నా శివారెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోత్స్నా శివారెడ్డి మాట్లాడుతూ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. కార్యకర్తలు అందరూ పార్టీని సమన్వయం చేస్తూ ముందుకు వెళ్లాలన్నారు. మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించి సోనియాగాంధీకి కానుకగా ఇవ్వాలని అన్నారు.

# రంజిత్ రెడ్డి గెలుపును ఎవరు ఆపలేరు

– ముడిమ్యాల పిఏసిఎస్ చైర్మన్ గోనే ప్రతాప్ రెడ్డి



**చేవెళ్ల ఏప్రిల్ 07(ప్రజా జ్యోతి):** చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో రంజిత్ రెడ్డి గెలుపును ఎవరు ఆపలేరని ముడిమ్యాల పిఏసిఎస్ చైర్మన్ గోనే ప్రతాప్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన ప్రజా జ్యోతి ప్రతినిధితో మాట్లాడుతూ... చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందుతున్నారని ధీమా వ్యక్తం చేశారు. మనిషికి ఆరోగ్యమే మహాభాగ్యం సిద్ధాంతాన్ని నమ్మిన వ్యక్తి కాబట్టి చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో గ్రామీణ ప్రాంత ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనతో సొంత ఖర్చులతో ఆరోగ్య రథం ద్వారా సేవలను అందించిన ఘనత ఆయనదన్నారు.పార్లమెంట్ పరిధిలో ఎవ్వరికి ఏ ఆపద వచ్చినా నేను ఉన్నానని ధైర్యం ఇచ్చే నేత గడ్డం రంజిత్ రెడ్డి అని అన్నారు. చిన్న పెద్ద అని తేడా లేకుండా కార్యకర్తలతో మమేకమై ప్రతినిత్యం ప్రజల సంక్షేమ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనే నేత రంజిత్ రెడ్డి అని అన్నారు. చేవెళ్ల పార్లమెంట్లో టిఆర్ఎస్ బిజెపి నేతలకు డిపాజిట్లు కూడా రావు అన్నారు. ప్రజలు కూడా టిఆర్ఎస్ బిజెపి మాటలు నమ్మేస్థితిలో లేరన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతుందన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు అంతా రంజిత్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలి అన్నారు.

# హనుమాన్ దేవాలయ నిర్మాణానికి దాతలు విరాళాలు





**చేవెళ్ల ఏప్రిల్ 07(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలం రామన్న గూడ గ్రామంలో నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయం నిర్మాణానికి బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అత్తెలి అనంత్ రెడ్డి 51,000 వేలు, బిజెపి సీనియర్ నాయకులు కుంచం శ్రీనివాస్ 11,000 వేలు విరాళంగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... హనుమాన్ దేవాలయ నిర్మాణానికి దాతలు ముందుకు రావాలన్నారు. హనుమాన్ గుడి నిర్మాణంలో భాగస్వాములు అయినందుకు సంతోషంగా ఉందన్నారు. గొప్ప కార్యానికి సహకరిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దోళ్ల ప్రభాకర్, దయాకర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పాపిరెడ్డినగర్‌లో అడుగంటుతున్న భూగర్భ జలాలు

- అధికారులు నిద్రావస్థను వీడి బస్తీ వాసుల సమస్యను వెంటనే పరిష్కరించాలి
- భూగర్భ జలాలను తోడేస్తున్న అక్రమ నీటి ప్లాంట్లను వెంటనే తొలగించాలి
- నీటిని విక్రయిస్తున్న వాటర్ ప్లాంట్ నిర్వాకులపై బస్తి వాసులు ఆగ్రహం






**కూకట్‌పల్లి, ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తీలో అక్రమంగా వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి నీటిని విక్రయిస్తూ భూగర్భ జలాలను ఎండగడుతున్న వాటర్ ప్లాంట్ నిర్వాహకులపై బస్తి వాసులు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఆదివారం బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు చంద్ర రెడ్డి సమక్షంలో శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ శివాలయం సమీపంలోని 15, 16 మధ్య రోడ్లో ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమానికి బస్తివాసులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి అక్రమ వాటర్ ప్లాంట్లను తొలగించాలని డిమాండ్ చేశారు. అడుగంటుతున్న భూగర్భ జలాలతో రానున్న రోజుల్లో పాపిరెడ్డి నగర్ బస్తీలో నీటి కొరత తీవ్ర రూపం దాల్చే ఆస్కారం ఉందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. భూగర్భ జలాలను తోడేస్తున్న అక్రమ వాటర్ ప్లాంట్లను తొలగించేందుకు అధికారులు ఎందుకు వెనకడుగు వేస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని హెచ్చరించారు. భూగర్భ జలాలను కాపాడాల్సిన అధికారులు నిద్రావస్థను వీడి బస్తీ వాసుల సమస్యను పరిష్కరించేందుకు పాటుపడాలన్నారు. ఇకనైనా ఉన్నత అధికారులు మేలుకొని బస్తీలో వెలిసిన అక్రమ వాటర్ ప్లాంట్లను వెంటనే తొలగించి భావితరాలకు ఉపయోగపడాల్సిన నీటిని కాపాడాల్సిన బాధ్యతను సక్రమంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. అధికారులు తీరులో మార్పు రాకపోతే బస్తి వాసులందరూ ఏకమై వాటర్ ప్లాంట్లను తొలగించాల్సిన పరిస్థితి ని తీసుకురావద్దని హెచ్చరించారు. కొంతమంది స్థానిక నేతలు అక్రమ వసూళ్లకు పాల్పడుతూ ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించడంతో బస్తీలో వాటర్ ప్లాంట్లు యదేచ్ఛగా చలామణి అవుతున్నాయన్నారు. నిత్యం అక్రమ వాటర్ ప్లాంట్ల ద్వారా లక్షల లీటర్ల విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్న వాటర్ ప్లాంట్ దళారులపై అధికారులు చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావుతీస్తుందన్నారు. ఇదే విషయమై పలుమార్లు జిల్లా కలెక్టర్ కు, కూకట్ పల్లి మండల తాసిల్దార్ కు, కూకట్ పల్లి జిహెచ్ఎంసి అధికారులకు, స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసిన సమస్యకు పరిష్కారం దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు మేలుకొని సంబంధిత అధికారులను అప్రమత్తం చేసి తక్షణమే అక్రమ వాటర్ ప్లాంట్లను తొలగించి బస్తివాసులకు వేసవిలో నీటి కొరత లేకుండా చూడాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి భగవంతు రెడ్డి, క్యాషియర్ నరసింహులు ముదిరాజ్, రామకృష్ణారెడ్డి, అనంతారామ్ రాములు, పేర్ని ధర్మారావు, హనుమంత రెడ్డి, చంద్రయ్య, శేఖర్ రెడ్డి, శరత్ రెడ్డి, జగదీషకిరణ్, శివ, జెబి ,కన్నారావు, ఆంజనేయులు, బాగిరెడ్డి, పాండు గౌడ్, పెంటయ్య గౌడ్, ఇంద్రసేనారెడ్డి, యాదగిరి మేస్త్రి, బాల్ రెడ్డి, వీరబాబు, గోపాల్, చిట్టిబాబు, మోహన్ రెడ్డి, ప్రతాపరెడ్డి, ఎం కనకారెడ్డి, తిరుపతిరెడ్డి, రాజిరెడ్డి, అరుణ, పద్మ, శోభ, లత, పద్మ, మనమ్మ, పెద్ద ఎత్తున బస్తి ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ వ్యాయామం చేయడం వలన తమ ఆరోగ్యాలను కాపాడుకోవచ్చు

– డాక్టర్ కృష్ణ చైతన్య రావు






**కూకట్ పల్లి, ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి) :** ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్క మనిషి వ్యాయామం చేయడం వలన తమ ఆరోగ్యాలను కాపాడుకోవచ్చని డాక్టర్ కృష్ణ చైతన్య రావు అన్నారు. వరల్డ్ హెల్త్ డే సందర్భంగా కూకట్పల్లి లోని మై హెల్త్ హాస్పిటల్ ఆధ్వర్యంలో 5కే మాథరన్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ పాల్గొని జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాక్స్ హెల్త్ హాస్పిటల్ డైరెక్టర్ కృష్ణ చైతన్య రావు మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో ప్రతి మనిషి ఆరోగ్యపరంగా గుండె సమస్యలు, కిడ్నీ సమస్యలు, ఆడవాళ్ల గైనకాలజీ సమస్యలతో బాధపడుతున్నారని వాటిని అరికట్టాలంటే ప్రతి ఒక్కరూ ప్రతిరోజు వ్యాయామాలు చేయడము రన్ చేయడం వల్ల ఆరోగ్య సమస్యల నుంచి తప్పించుకునే అవకాశం ఉందని తెలియజేశారు. అదేవిధంగా డాక్టర్ స్నేహ రెడ్డి మాట్లాడుతూ గుండె సమస్యలు కిడ్నీ సమస్యలతో బాధపడుతున్నారని దానికి కారణం ఎలాంటి వ్యాయామం చేయకుండా ఉండడం వల్ల బరువు పెరిగి సమస్యలు ఎదురవుతున్నాయని, ప్రతిరోజు వ్యాయామం చేయడం వలన రన్నింగ్ చేయడం వలన సమస్యలను నిర్మూలించవచ్చని అన్నారు. దానికి అనుగుణంగానే వరల్డ్ హెల్త్ డే సందర్భంగా మై హెల్త్ హాస్పిటల్ ఆధ్వర్యంలో 5కె రన్ నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో 5కే రన్ లో గెలిచిన డాక్టర్ కిరణ్, శ్రీనివాసులకు మెడల్ అందజేసి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జయంత్ రెడ్డి, డాక్టర్ ప్రేమ్ కుమార్ రెడ్డి, అన్వేష్ చౌదరి, భాస్కరరావు, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజ్గిరి పార్లమెంట్ట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలి

– టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కందాడి జ్యోత్స్నా శివా రెడ్డి



**కూకట్ పల్లి, ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి) :** మల్కాజ్గిరి పార్లమెంట్ట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కందాడి జ్యోత్స్నా శివా రెడ్డి కార్యకర్తలకు సూచించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, కొంపల్లి మున్సిపాలిటీ లో పలు గేటెడ్ కమ్యూనిటీలలో మల్కాజ్గిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి తో కలిసి ఎన్నికల ప్రచారంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కందాడి జ్యోత్స్నా శివారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోత్స్నా శివారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రానున్న ఎంపీ ఎన్నికల్లో మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీని అందించడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలే మా బలమని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా, తమ వెంటే నిలుస్తామని అన్నారు. మల్కాజ్గిరి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురిస్తామని, ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ, మీతో నడుస్తామన్నారు. ప్రజల ఆశీర్వాదం బలంగా ఉందని, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని మెజార్టీ సాధిస్తుందని అన్నారు.

## ఘనంగా మాస శివరాత్రి వేడుకలు

పాల్గొన్న జాతీయ కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు కోదండ రెడ్డి

**యాచారం, ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని తక్కలపల్లి, కొత్తపల్లిలో శ్రీ గోదాదేవి పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం దేవాలయ నిర్వాహకులు మాస శివరాత్రి సందర్భంగా వేడుకలు నిర్వహించారు. వేడుకల్లో మారేడుపల్లి నరేందర్ రెడ్డి దంపతులు నిర్వహించిన ప్రత్యేక పూజల్లో జాతీయ కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు కోదండ రెడ్డి దంపతులు, మాజీ వైస్ ఎంపీపీ గజ్జి రామకృష్ణ యాదవ్, మాజీ సర్పంచ్ కట్టకొమ్ముల నారాయణరెడ్డి ఇతరులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కోదండ రెడ్డి మాట్లాడుతూ స్వామి అనుగ్రహంతో ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరారు. కార్యక్రమంలో మహిళా నాయకురాలు అమృత సాగర్, గౌరవ వెంకటేష్, సుధీర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి తదితరులతో పాటు భక్తుల ప్రజలు పాల్గొన్నారు.



## శ్రీశ్రీశ్రీ భ్రమరాంబిక, మల్లికార్జున స్వామి దీవెనలు ప్రజాలందరిపై ఉండాలి

– శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ జగదీశ్వర్ గౌడ్





**కూకట్ పల్లి, ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి) :** శ్రీశ్రీశ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి వార్ల కల్యాణం ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో నల్లగండ్ల గ్రామంలోని శ్రీ భ్రమరాంబిక, మల్లికార్జున స్వామి ఆలయంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త ఆధ్వర్యంలో నిర్వహించిన కళ్యాణానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్, హాఫీజ్పేట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కల్యాణం విశిష్టత తెలియచేస్తూ ఒగ్గు కథలు, పోతురాజుల విన్యాసాల నడుమ భక్తులు స్వామివారికి బోనాలు సమర్పించారు. ఈ కల్యాణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహారాల ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు డాక్టర్.జి.రంజిత్ రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్, ఎంబిసి డెవలప్మెంట్ చైర్మన్ జెరిపేటి జైపాల్, తెలంగాణ సోషల్ మీడియా చైర్మన్ మన్నే సతీష్, నాయకులు, శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు, ప్రజలు, మహిళలు, భారిసంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.

## ప్రజల ఆదరణతో.. కాంగ్రెస్ పార్టీదే విజయం

– షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

– ఆశీర్వదించండి భారీ మెజారిటీతో పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించండి

– సిడబ్ల్యూసి ప్రత్యేక ఆహ్వానితులు,మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీ చందర్ రెడ్డి




**కొత్తూరు ఏప్రిల్ 07(ప్రజాజ్యోతి)బీ** అందరం కలిసి సమిష్టిగా ముందుకెళ్తే ఈ ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.కొత్తూర్ మున్సిపాలిటీ పరిధిలోని గణపతి గార్డెన్లో ఏర్పాటు చేసిన కొత్తూర్, నందిగామ ఉమ్మడి మండలాల కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డి,ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్,మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మాజీ జడ్పీటీసి శ్యామ్ సుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చల్లా వంశీ చంద్ రెడ్డి మాట్లాడుతూ.. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో 14 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించబోతోంది.అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన సంక్షేమ పథకాలన్నీ కూడా తప్పకుండా అమలు చేస్తాం.మన ప్రాంతాన్ని అభివృద్ధి పరుచుకొని సాగునీరు తాగునీరు ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తా కార్యకర్తలే పార్టీకి పునాదిరాళ్లు వారు కష్టపడి పని చేస్తేనే మన లక్ష్యాన్ని చేరుకుంటాం పార్లమెంట్, ఎన్నికల లో ప్రతి ఒక్క కార్యకర్త నాయకుడు కష్టపడి పని చేయాలి కష్టపడ్డ వాళ్లకి తప్పక వారికి గుర్తింపు ఉంటుంది. మహబూబ్ నగర్ పార్లమెంట్ అభివృద్ధి బాటలో నడిపించే బాధ్యత నాది.నన్ను ఆశీర్వదించండి పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించండి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొంగళ్ల హరినాథ్ రెడ్డి,జంగ నరసింహ,పిఎసిఎస్ చైర్మన్ తోట రాజగోపాల్, ఎంపీటీసీలు చంద్రపాల్ రెడ్డి, కొమ్ము కృష్ణ,రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచులు జాండగూడెం సుదర్శన్ గౌడ్, అంబటి ప్రభాకర్,కృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోవర్ధన్ గౌడ్,కమ్మరి జనార్ధన్ చారి,తులసి రామ్ నాయక్, ఇందురి శ్రీనివాస్,చిల్కామారి నరసింహ, శ్రీకాంత్ రెడ్డి, తిగాపూర్ ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అల్లాపూర్ డివిజన్‌లో మౌలిక సదుపాయాలు కల్పించి ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దాము

– పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందాం

– ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు




**కూకట్ పల్లి, ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి) :** అల్లాపూర్ డివిజన్ ప్రజలకు కావలసిన అనేక మౌలిక సదుపాయాలు కల్పించి ఆదర్శ డివిజన్ గా తీర్చిదిద్దామని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఆదివారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలిపే లక్ష్యంగా అల్లా పూర్ డివిజన్ లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి ని పరిచయం చేస్తూ కూకట్ పల్లి నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీతో బిఆర్ఎస్ ఎంపీని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఎన్నోవేల కోట్ల రూపాయలతో బి.ఆర్.ఎస్ పార్టీ హయంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కూకట్ పల్లి నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్ర గామి రాష్ట్రంగా నిలబెట్టారని గుర్తు చేశారు. ఒకప్పుడు అల్లాపూర్ డివిజన్ ఏ విధంగా ఉంది నేడు అన్ని మౌలిక సదుపాయాలతో అల్లాపూర్ డివిజన్ ఆదర్శ డివిజన్ గా మారిందని గుర్తు చేశారు. వర్షం వస్తే ఈ ప్రాంతంలో వెళ్లాలంటే ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడేవారని నేడు ఎక్కడ చూసినా సిసి రోడ్లతో అల్లాపూర్ డివిజన్ అత్యంత సుందరంగా మారడమే కాకుండా ఇండోర్ స్టేడియంలు, పార్కులు, కమ్యూనిటీ హాల్స్ తో అల్లాపూర్ డివిజన్ ను తీర్చిదిద్దామని గుర్తు చేశారు. నాళాలు అభివృద్ధి పరిచేందుకు నిధులు కేటాయించామని ఇప్పటికే ఆ పనులు కూడా జరుగుతున్నాయని తెలిపారు. చేసిన అభివృద్ధికి మనం ఓట్లు వేసి బి ఆర్ ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి అత్యధిక మెజారిటీ ఇద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సభీయ గౌసుద్దీన్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో
# కాంగ్రెస్‌లో చేరిన కీసర ఎంపీపీ ఇందిరా లక్ష్మీ నారాయణ



కీసర. ఏప్రిల్.7(ప్రజా జ్యోతి) తెలంగాణ ఉద్యమ గులాబీ పార్టీకి గడ్డుకాలం నడుస్తునట్లే కనిపిస్తుంది. గులాబీ పార్టీలోని ముఖ్య నేతలు, ప్రజాప్రతినిదులు ఒక్కొక్కరుగా పార్టీని వీడుతున్నారు. నిన్నమొన్నటి వరకు కారు పార్టీలో చురుకుగా ఉన్న నేతలు, కార్యకర్తలు ఆ పార్టీకి బై బై చెప్పి అధికార కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిపోతున్నారు. మేడ్చల్ నియోజకవర్గ పరిధిలో గులాబీ నేత మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి చేసిన కార్పొరేట్ రాజకీయాలకు చెక్ పెట్టె దిశగా కాంగ్రెస్ ముఖ్య నేతలు మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, టిపిసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ వేసిన రాజకీయ మార్పు పాచికలకు నియోజకవర్గములోని మండలాల వారిగా ఒక్కొక్కరు కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులవుతున్నారు.

**కాంగ్రెస్ గూటికి కీసర ఎంపీపీ మలారపు ఇందిరా లక్ష్మీ నారాయణ గౌడ్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సూచనల మేరకు కీసర మండల ఎంపీపీ మలారపు ఇందిరా లక్ష్మీ నారాయణ గౌడ్ తన అనుచర బృందంతో కాంగ్రెస్ పార్టీలో ఆదివారం చేరారు. గత వారం క్రితం ఎంపీపీ నివాసంలో కాంగ్రెస్ ముఖ్య నేతల సమావేశం జరిగింది. పార్టీలో చేరికపై అల్పాహారంలో భాగంగా ఎంపీపీతో చర్చించారు. చర్చలు సఫలం కావడంతో వారు కారు పార్టీకి వదులుతానని ఆరోజే హామీ ఇచ్చారు. ఈమేరకు ఇచ్చిన మాటకు కట్టుబడి పెద్ద ఎత్తున కీసర మండల ఎంపీపీ కాంగ్రెస్ గూటికి చేరారు. మండల నిధుల కోసం ఓ మహిళ ఎంపీపీ మలారపు ఇందిరా లక్ష్మీ నారాయణ ఉంది అధికార పార్టీలో ఎంత పోరాటం చేసిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ పార్టీలో కీసర ఎంపీపీ చేరిక ఇందుకు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పాత్ర కీలకమైనదని చెపుకోవచ్చు. కార్యక్రమంలో కీసర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోలా కృష్ణ యాదవ్, నాయకులు శివలింగాల శ్రీనివాస్ గౌడ్, ఈ. శ్రీనివాస్ పాల్గొన్నారు.

# స్నేహభావం, ఐక్యతను పెంపొందించేవి క్రీడలు

- బిఎన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి
- ఎన్పిఎల్ సీజన్ -3 క్రికెట్ టోర్నమెంటు ప్రారంభం
- త్వరలోనే మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్




యాచారం, ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి): క్రీడాకారుల్లో క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేవి క్రీడలని బియన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని నందివపర్తిలో ఆదివారం బియన్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో నందివనపర్తి ప్రీమియర్ లీగ్ (ఎన్పిఎల్) క్రికెట్ పోటీలను ఆ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి క్రీడాకారులతో కలిసి ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో క్రీడాకారులకు ఇచ్చిన సందేశంలో శేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. యువత క్రీడలకు ప్రాధాన్యతనిస్తూనే చదువులో ఉన్నతంగా రాణించాలన్నారు. క్రీడల వల్ల క్రీడాకారుల్లో స్నేహభావం, ఐక్యత పెంపొందిస్తాయని అన్నారు. నిరంతర సాధన పట్టుదల వల్లే క్రీడాకారులను విజయ తీరాలకు చేరుస్తాయని క్రీడాకారులు ప్రశాంతమైన వాతావరణంలో క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తూనే తమ క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించాలన్నారు. త్వరలోనే క్రీడాకారుల కోరిక మేరకు మండల స్థాయి టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో క్రీడా నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీఎంపీ అభ్యర్థిగడ్డం వంశీని
# కలిసిన సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ సాయి

కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్7 కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మీర్జంపేట్ గ్రామానికి చెందిన సోషల్ మీడియా కాంగ్రెస్ పార్టీ మండల కోఆర్డినేటర్ గా పనిచేస్తున్న బొడ్డుపల్లి సాయి పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి గడ్డం వంశీని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి గడ్డం వంశీని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీక

- చేవెళ్ల నియోజకవర్గ ఇన్చార్జి భీమ్ భరత్
- ముడిమ్యాల సొసైటీ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ఇస్తార్ విందు ఏర్పాటు





చేవెళ్ల ఏప్రిల్ 07(ప్రజా జ్యోతి) ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీక అని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ పామేన భీంభరత్ అన్నారు. పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు ఆదివారం చేవెళ్ల మండలం ముడిమ్యాల గ్రామంలో ముడిమ్యాల పీఏసీఎస్ చైర్మెన్ గోనె ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ముస్లీం సోదరులకు ఇస్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... పండుగలు కులమతాలకు అతీతంగా జరుపుకోవాలని సూచించారు. ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతికంగా నిలుస్తాయన్నారు. హిందు, ముస్లిం సోదర భావానికి ప్రతిక ఇఫ్తార్ విందు అన్నారు. ఉపవాస దీక్ష ముగించిన ముస్లింలకు ఇస్తార్ విందు ఇవ్వడం గొప్ప పుణ్యకార్యమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, చేవెళ్ల పిఏసిఎస్ చైర్మెన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు సూర్య పేట శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచులు మధుసూదన్ గుప్తా, గోపాల్ రెడ్డి, పడాల ప్రభాకర్, చేవెళ్ల సహకార సంఘం డైరెక్టర్ ఫైండ్ల మధుసూదన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జుకన్న గారి శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, మాజీ వార్డు సభ్యులు మల్లారెడ్డి, వెంకట్ రెడ్డి, అత్తిల్లి రవీందర్ రెడ్డి, మైనార్టీ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

- సిడబ్ల్యుసి సభ్యులు వంశీ చంద్ రెడ్డితో
జర్నలిస్ట్ యూనియన్ ఆఫ్ స్టేట్ తెలంగాణ..
బాలానగర్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్



రాజాపూర్ ఏప్రిల్ 07(ప్రజాజ్యోతి):- ఎలాంటి లాభాపేక్ష లేకుండా నిస్వార్థంతో ప్రజల పక్షాన ఉంటూ... జర్నలిస్టులు పని చేస్తున్నారని, ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజలకు ఉపయోగకరమైన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళుతున్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికై కృషి చేయాలని జర్నలిస్ట్ యూనియన్ ఆఫ్ స్టేట్ తెలంగాణ (%జీఖుూ% ) బాలానగర్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్ పేర్కొన్నారు. ఆదివారం రాజాపూర్ మండల కేంద్రంలోని షా గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం అనంతరం భోజన సమయంలో మీడియా మిత్రులతో ఏర్పాటు చేసిన చిట్ చాట్ కార్యక్రమంలో సిడబ్ల్యుసి సభ్యులు చల్లా వంశీ చంద్ రెడ్డి దృష్టికి లక్ష్మణ్ నాయక్ పలు సమస్యలు తీసుకువెళ్లారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు నాయకులు, కార్యకర్తలు తమ పేర్లను దినపత్రికల్లో రాయడం లేదని పాత్రికేయులను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు లక్ష్మణ్ నాయక్ వంశీ చంద్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ విషయమై స్పందించిన వంశీ చంద్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వారితో మాట్లాడతామని, తిరిగి ఇలాంటివి పునరావృతం కాకుండా చూస్తామని వారు పేర్కొన్నారు.